ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 250
పేజీలు : 5 వెల రూ. 2/-

ఆదివారం
28 డిసెంబర్ 2025

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com


యాదాద్రి నృసింహుని
## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన



2 లో

# ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా..

ఉప ఎన్నిక వస్తే
మళ్లీ విజయమే:
దానం నాగేందర్



2 లో

# ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి: సీపీ సజ్జనార్



2 లో

అకున్ సబర్వాల్ సేకరించిన
# ఆధారాలు ఏమయ్యాయి?

- కేంద్ర మంత్రి బండి సంజయ్



2 లో

## తెలంగాణ టెట్ హాల్‌టికెట్లు విడుదల




2 లో

# రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు

- పంచాయతీల నిధులు ఎవని అత్త సొమ్ము కాదు : కేటీఆర్

2 లో



# రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు

ఏఎం న్యూస్, మహబూబాబాద్ :
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓడిన వారికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన గౌరవ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు శుభాకాంక్షలు. గెలిచిన వారికేగాక అధికార పార్టీ డబ్బును, ఆగడాలను ఎదిరించి తక్కువ ఓట్ల తేడాతో ఓడిన బీఆర్ఎస్ తరఫు సర్పంచ్ అభ్యర్థులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నా. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అలుపెరగకుండా కృషిచేసిన కార్యకర్తలకు కూడా నా అభినందనలు. సాధారణంగా సర్పంచ్ ఎన్నికలకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వస్తాయి. అధికార పార్టీకి ఓటస్తే తమ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లు ఆలోచిస్తారు. కానీ ఇయ్యాల తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ తరఫు అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు' అన్నారు. 'సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డంపెట్టుకుని తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేసింది. స్వల్ప తేడాతో బీఆర్ఎస్ గెలిచిన చోట్ల రీ కౌంటింగ్ పేరు చెప్పి ఫలితాలను తారుమారు చేసింంద్రు. కొన్ని ప్రాంతాల్లో ముందుగా బీఆర్ఎస్ గెలిచినట్లు చెప్పి.. తర్వాత కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, దాదాపు అన్ని జిల్లాల్లో ఇలాంటివి జరిగాయి. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ మంచి ఫలితాలు రాబట్టిందంటే ప్రజల్లో మార్పు వచ్చిందని అర్థం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైంది' అని కేటీఆర్ చెప్పారు.

గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తారని చెప్పారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు.



కేటీఆర్ ప్రసంగిస్తూ.. 'మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు.

'బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం.. దేశంలో ఐదు అంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. పైన కేంద్ర ప్రభుత్వం ఉంటది. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది. మూడో అంచెలో జిల్లా స్థాయిలో జిల్లాపరిషత్‌ల రూపంలో ప్రభుత్వాలు ఉంటయి. ఆ తర్వాత నాలుగో అంచెలో పల్లెల్లో మండల పరిషత్‌లు, పట్టణాల్లో మున్సిపాలిటీలు ఉంటయ్. ఐదో అంచెలో గ్రామస్థాయిలో పంచాయతీలు ఉంటయ్. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎట్లనో గ్రామానికి సర్పంచ్ గూడా గట్లనే. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదు. ఎందుకంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీకు అండగా ఉంటది. అందులో నిధులు, విధుల గురించి స్పష్టంగా రాసి ఉన్నది' అని తెలిపారు.


'ఫైనాన్స్ కమిషన్ నుంచి మీ గ్రామానికి ఒక్క రూపాయి నిధులు విడుదలైతే అందులో 85 పైసలు నేరుగా మీ గ్రామానికి వస్తయ్. వాటిని ముఖ్యమంత్రిని, మంత్రిని, ఎమ్మెల్యేని అని ఏ గొట్టంగాడు కూడా అడ్డుకోలేడు. ఫైనాన్స్ కమిషన్ నుంచి విడుదలయ్యే నిధుల్లో 85 పైసలు గ్రామ పంచాయతీ ఖాతాకు, మరో 10 పైసలు మండల పరిషత్ ఖాతాకు, మిగతా 5 పైసలు జిల్లా పరిషత్ ఖాతా వస్తయ్. ఇవి ఫైనాన్స్ కమిషన్ రాజ్యాంగబద్ధంగా మీకిచ్చే పైసలు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ నుంచి రూపాయి నిధులు వస్తే.. దానికి రాష్ట్ర ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమం కోసం మరో రూపాయి కలిపి ఇచ్చేది. ఆ నిధులతోనే పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నం' అని కేటీఆర్ వెల్లడించారు.

'ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలె. 'బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడుతున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలె. మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలె' అని చెప్పారు.

# భారత్‌లో మేథకు కొదవ లేదు

- మన పురాణ పురుషులు గొప్పలు తెలుసుకోవాలి
- బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే అర్జునుడు యోధుడు
- ఇవన్నీ మన పిల్లలకు తెలియ చేయాలి
- భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది
- తిరుపతి విజ్ఞాన్ సమ్మేళన్‌లో సీఎం చంద్రబాబు

**తిరుపతి,డిసెంబర్ 26:**
భారత్‌లో మేథకు కొదవ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హాలీవుడ్‌లో హీరోల కంటే మన పురాణాల్లోని పురుషులు గొప్ప వారని మన పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడని వారికి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కి చెప్పారు. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మహాభారతంలో అర్జునుడు మహాయోధుడని వారికి చెప్పాలన్నారు. కృష్ణుడు, మహాశివుడి మహత్యాల గురించి పిల్లలకు వివరించాలని తెలిపారు చంద్రబాబు. శ్రీరాముడిని మించిన మర్యాద పురుషోత్తముడు లేడని వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం గొప్పదని మన పిల్లలకు చెప్పాల్సి ఉందని సూచించారు. కంసుడు లాంటి రాక్షసుల గురించి కూడా వారికి తెలియాల్సి ఉందన్నారు. అప్పుడే మన పిల్లలు మంచికి, చెడుకి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోగలరని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైథాలజీ గురించి అందరూ మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రలో మళ్లీ విలువల గురించి సమాజానికి తెలియజేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు




కొనియాడారు. మానసిక ఒత్తిడిని అధిగమించడంలో యోగాది కీలకపాత్ర అని చెప్పారు. యోగా ద్వారా భారతదేశం యూనివర్సల్ హెల్త్‌ను అందించిందన్నారు. జీరోను భారతీయులే కనిపెట్టారని గుర్తు చేశారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు. భారతీయ కుటుంబ జీవితం మన దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సౌర, పవన విద్యుత్తుపై అధికంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. ఆరు నెలల్లో క్వాంటమ్ కంప్యూటర్ అమరావతి నుంచి ఆపరేట్ చేయబోతున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయడానికీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏపీకి ఇప్పటికే గూగుల్ వచ్చిందని.. మైక్రోసాఫ్ట్ కూడా రావాలని చూస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని వివరించారు. ఇది దేశ అభ్యున్నతికి కూడా కారణమవుతోందన్నారు. టెక్నాలజీలో మనం ప్రపంచంలో ఎవరికి తక్కువ కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని సీఎం పేర్కొన్నారు.

### ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో

# నేరాలు 15 శాతం తగ్గాయి: సీపీ సజ్జనార్

ఏఎం న్యూస్, హైదరాబాద్:
నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ఫైల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గింది. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం" అని సజ్జనార్ తెలిపారు.



### యాదాద్రి నృసింహుని

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట:



యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశికి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన మునకు వచ్చే భక్తుల రద్దీ కనుగుణముగా చేపట్టిన ఏర్పాట్లను అధికారులు శనివారం పరిశీలించారు వెంకట్రావు డీసీపీ ఆకాంక్ష యాదవ్ ఆలయ ప్రాంగణమంతా పరిశీలించారు. క్యూ లైన్స్ ఏర్పాట్లు,సెక్టార్స్ ఏర్పాటు,దర్శనఏర్పాట్లు భద్రతాపరమైనఏర్పాట్లుపర్యవేక్షించారు. దేవస్థాన భద్రతా ప్రమాణాల దృష్ట్యా శ్రీ స్వామివారి దర్శనార్థమై వచ్చే భక్తులను, భక్తుల వస్తు సామాగ్రి తనిఖీ చేయు నూతన బ్యాగేజీ స్కానర్ ని ట్రయిల్ రన్ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస నాయుడు దేవస్థాన డిప్యూటీ ఆఫీసర్ డి భాస్కర్ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె దయాకర్ రెడ్డి, ఎస్పీఎఫ్ సిబ్బంది పోలీసు సిబ్బంది ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ సమగ్ర అభివృద్ధి తన లక్ష్యం

- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్
- సీతాఫల్‌మండి డివిజన్‌లో

రూ 75 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ తెలిపారు. శనివారం సీతాఫల్‌మండి మున్సిపల్ డివిజన్ పరిధిలో సుమారు రూ 75 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపిన ఘనత దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమతో పాటు వాటర్ బోర్డు జిహెచ్ఎంసి అధికారులు విద్యాసాగర్, కుషాల్ కౌశిక్, శ్రీకాంత్ కోఆర్డినేటర్ రాజా సుందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా నగర్ కాలనీ రోడ్ నంబర్ 2లో రూ 32 లక్షల 50 వేలతో మురుగునీటి పనులను ప్రారంభించారు. జై భవానీ దేవాలయం లైన్ దేడ్ లాక్ బిల్డింగ్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి రూ 1. 60 లక్షలతోతో మురుగునీటి పనులు చేపట్టారు. గుడ్‌విల్ కేఫే మెయిన్ రోడ్డులో మురుగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రూ 3. 40 లక్షలతో సీవర్ లైన్ విస్తరణ పనులు ప్రారంభించారు అలాగే జై భవానీ మాత గల్లీలో సుమారు.రూ 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు అదేవిధంగా మెడిబావి శాఖ గ్రౌండ్‌లో రూ 20 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను పద్మారావు గౌడ్ పరిశీలించారు. అక్కడ ఓపెన్ జిమ్ పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా..

ఏఎం న్యూస్, హైదరాబాద్:
రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## తెలంగాణ టెట్ హాల్‌టికెట్లు విడుదల

ఏఎం న్యూస్, హైదరాబాద్:
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) హాల్‌టికెట్లను విద్యాశాఖ విడుదల చేసింది. టెట్ వెబ్‌సైట్ నుంచి వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జనవరి 3, 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీల్లో పరీక్షలు ఉంటాయి. ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. పేపర్-1, 2లకు కలిపి మొత్తం 2.37 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సర్వీస్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఈసారి కేజీబీవీల్లో పనిచేసే కాంట్రాక్టు టీచర్లతో కలిపి దాదాపు 70 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫిబ్రవరి 10-16 తేదీల మధ్య ఫలితాలను వెల్లడిస్తామని పాఠశాల విద్యాశాఖ గతంలోనే ప్రకటించింది.

### అకున్ సబర్వాల్ సేకరించిన

## ఆధారాలు ఏమయ్యాయి?

ఏఎం న్యూస్, హైదరాబాద్:
రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ విడుదల చేసిన ప్రకటనలో ప్రశ్నించారు. "నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్‌మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలి. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెద్దల్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి : టీడబ్ల్యూజేఎఫ్






**ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టుల మధ్య ఎలాంటి వివక్ష ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ కార్డులను తగ్గించకుండా యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేసింది. శనివారం హైదరాబాద్‌లోని సమాచార భవన్లో సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంకను టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కలిశారు. అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి సీపీఆర్వో డాక్టర్ గుర్రం మల్సూర్‌ను వేర్వేరుగా కలుసుకున్నారు. ఈ సమావేశాల్లో జీవో నంబర్ 252 తాజా పరిణామాలు సాధ్యమైన పరిష్కారాలపై చర్చించారు. పాత కొత్త ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు తాజా జీవో కారణంగా ఏర్పడిన పరిస్థితులు జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనలను ఫెడరేషన్ నాయకులు స్పెషల్ కమిషనర్ మరియు సీపీఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక అక్రిడిటేషన్ల విషయంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం అందించే అన్ని వసతులు డెస్క్ జర్నలిస్టులకు కూడా వర్తిస్తాయని తెలిపారు. అదే విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి వర్కింగ్ జర్నలిస్టుల ప్రయో జనాలకు భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని సీపీఆర్వో డాక్టర్ గుర్రం మల్సూర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశాల్లో టీడబ్ల్యూజేఎఫ్ ఈసీ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు బి.జగదీష్, గంధ్ర నవీన్, హెచ్.యూజే అధ్యక్షులు బి.అరుణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు కెరామకృష్ణ పాల్గొన్నారు.

## 38 వ ఉర్సు షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :** అల్లాపూర్‌లోని ప్రసిద్ధ ఖాజా గరీబు నావజ్ దర్గా వద్ద జరుగుతున్న 38వ ఊర్సు షరీఫ్ ఉత్సవాల్లో భాగంగా కమిటీ నిర్వాహకుల పిలుపు మేరకు శనివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పెద్దలు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ని ఘనంగా స్వాగతించి శాలువాతో ఘన సన్మానం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సమృద్ధి కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రీ యూనియన్ వేడుక అలంకృత రిసార్ట్‌లో ఘనంగా

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని రామంతాపూర్ లోని బాల భారతీ హై స్కూల్ 2000 ఎస్ ఎస్ సి బ్యాచ్ సిల్వర్ జూబ్లీ రీయూనియన్ వేడుక గురువారం( 25 డిసెంబర్ 2025)న అలంకృత రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించారు పాత విద్యార్థులు.. 25 ఏళ్ల తర్వాత గురువులు, సహపాఠులు ఒకే వేదికపై కలుసుకుని పాఠశాల జీవితం, మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గుప్తా , నాగమణి , లతా మంగేశ్కర్ మేడం, బోస్ సర్ తదితర గురువులు పాల్గొని ఆశీస్సులు అందజేశారు స్నేహబంధాలు పునరుజ్జీవించడంతో ఈ వేడుక అందరికీ మరిచిపోలేని అనుభూతిగా నిలిచింది.పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఈ కార్యక్రమం ఆశాంతం ఆహ్లాదంగా సాగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మేము అందరం( చిన్ననాటి మిత్రులం) ఒకచోట కలుసుకొని గురువులను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం చేయాలని నిర్ణయించుకుని, గురువుల సమక్షంలో ఈరోజు ఈ వేడుకను ఒక పండగల చేసుకున్నామని తెలిపారు

### శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన్న
## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**





శ్రీనివాస కళ్యాణం అనేది పవిత్రమైన ఒక దైవిక కథ. మహావిష్ణువు మహాలక్ష్మిని వివాహం చేసుకునే క్రమంలో భూలోకానికి వచ్చి శ్రీనివాసుడిగా అవతరించారు వకుళాదేవి( యశోద) ద్వారా దేవి ద్వారా పద్మావతి దేవి ని కలిశారు. ఆమెతో శ్రీనివాసుని వివాహం జరిగింది. ఈ వివాహం హిందూ సంప్రదాయంలో గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉంది. దీనిని విన్నవారు, చూసినవారు వారి కోరికలు నమ్ముతాయని నమ్మకం. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద ఉన్న పోలీస్ లైన్ లో ఉన్న గ్రౌండ్స్ లో శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా వేద పండితుల మధ్య, భక్తుల మధ్య, ఘనంగా నిర్వహించారు యూట్యూబ్, పేస్ బుక్ వేదికల ఫేమస్ ఏలూరు కీర్తి ప్రశాంతి. కనుల పండుగగా సాగిన ఈ కార్యక్రమానికి కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరై శ్రీనివాసుని ఆశీర్వాదం తీసుకొని స్వామివారి కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన వి. నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు వెంకటేష్ యాదవ్, సాయి యాదవ్. ఈ కార్యక్రమంలో చక్రవర్తి,వారి టీం ఆలపించిన వెంకటేశ్వర స్వామి గీతాలు ప్రతి ఒక్కరిని ఆలరించారు. కోలాటం, వెంకటేశ్వర స్వామి భక్తి గీతాలు తో చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని కట్టిపడేశాయి. ఈ సందర్భంగా కీర్తి ప్రశాంతి మాట్లాడుతూ నాకు తెలిసింది భక్తి,అది శక్తిగా మారింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీనివాసుని ఆశీర్వాదం తీసుకున్నారు.

## శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన్న బరిగల జ్ఞానేశ్వర్

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :** యూట్యూబ్, పేస్ బుక్ వేదికల ద్వారా ప్రచారం పొందిన కీర్తి ప్రశాంతి అంటే తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు ఎవరు లేరు.దైవిక శక్తుల గురించి, భవిష్యత్తును చెప్పగల సామర్థ్యం గురించి చెప్పే ఇంటర్వ్యూ ద్వారా పేరు పొందిన ఏలూరు కీర్తి ప్రశాంతి ఆధ్వర్యంలో పోలీస్ లైన్ గ్రౌండ్స్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని)లో శనివారం సాయంత్రం శ్రీనివాస కళ్యాణం వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ హోదాల నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బరిగల జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీనివాస కళ్యాణం వీక్షించి స్వామివారి కరుణాకటాక్షాలు కు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, భారతీయ జనతా పార్టీ మహిళా నాయకురాళ్లు, పాల్గొని శ్రీనివాసుని ప్రసాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అంతా వెంకటేష్ యాదవ్, సాయి యాదవ్ పర్యవేక్షించి ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తాము ఒక భాగమయ్యారు. చక్రవర్తి తన టీం తో చేసిన ఆలాపన గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వెంకటగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు నాగరాజు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



## పి.డేవిడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :** బ్రైత్త క్రైస్ట్ చర్చ్ వర్షిప్ సంఘం ఆధ్వర్యంలో పాస్టర్ పి. డేవిడ్ చేతుల మీదుగా 300 మంది పేద పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగరాజు పాల్గొన్నారు.



## వై. అబ్రాహాము ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న పాస్టర్లు

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**




తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ విందు వేడుకను నిర్వహించింది. ఈకార్యక్రమానికి బ్రదర్ వై.అబ్రాహాము (క్రైస్తవ నాయకులు) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు రెవ, కె.రవికుమార్ (ఖైరతాబాద్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్) రెవ, కృపారావు ,రెవ, స్వామి దాస్, రెవ, శేఖర్, రెవ, ప్రభు దాస్, రెవ శాంసన్, రెవ, సతీష్, బ్రదర్ ప్రవీణ్, బ్రదర్, ప్రభాకర్ లు పాల్గొని ప్రార్థనలు చేసి, పాటలను పాడి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్ర మంలో రెవ.స్వామి దాస్ క్రిస్మస్ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహ కుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే వి.చిన్న శ్రీశైలం యాదవ్. ముఖ్యఅతిథిగా హాజరైన వి. చిన్న శ్రీశైలం యాదవ్ కీ శాలువాతో ఘనంగా సన్మానించారు కమిటీ సభ్యులు. వారితోపాటు కార్పొరేటర్ మహ్మద్ రషీద్ ఫారాజుద్దీన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా రెవ. పాస్టర్. అబ్రాహాము మాట్లాడుతూ కరుణామూర్తి అయిన ఏసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటామని అన్నారు.

## ఓయూ యమునా హాస్టల్‌ను సందర్శించిన పూర్వ విద్యార్థి

**ఏ ఎం న్యూస్ ఓయూ:**




ఉస్మానియా యూనివర్సిటీలోని యమునా (న్యూ పీజీ) హాస్టల్‌ను పూర్వ విద్యార్థి, ప్రస్తుతం స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న మూర్తినేని వెంకటేశ్వర రావు సందర్శించారు. 1987–90 సమయంలో పీహెచ్డీ చేసేటప్పుడు ఉన్న హాస్టల్ గదిలో సమయాన్ని వెచ్చించి భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం హాస్టల్ మొత్తం తిరిగి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఉంటున్న విద్యార్థులతో ముచ్చటించారు. వారిని ఉత్తేజపరిచి, స్ఫూర్తిని రగిలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "జీవితంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎంతో అనుభవాన్ని నేర్పింది. జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను అధిగమించి విజయం ఎలా సాధించాలో ఓయూ ఒడిలోనే నేర్చుకున్నా. 1990 లో గ్రూపు-1లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికై అంచెలంచెలుగా ఎదిగి స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్‌గా గత 11 సంవత్సరాలుగా చేస్తున్న. ఈనెల 31న రిటైర్ అవుతున్న సందర్భంగా నాకు అందమైన జీవితాన్ని ఇచ్చిన ఓయూ ఒడిలో సేదతీరి మధురానుభూతులను గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉంది. విద్యార్థులు ఇక్కడ ఉన్న వసతులను సరిగ్గా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, సమస్యలు వచ్చినపుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడి, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కృషి చేస్తే విజయం తథ్యమని" అన్నారు.

### నాచారం ట్రస్ట్ కార్స్ ఆధ్వర్యంలో
## శనివారం, ఆదివారం ఆఫర్ మేళా
### ట్రస్ట్ కార్స్ నిర్వాహకులు రోషన్..

**ఏ ఎం న్యూస్ ఓయూ:**




ప్రతీ పేద వారి ఇంటికి కార్ ఉండాలి ప్రతీ పేదవారు కార్‌లో తిరగలానే ద్యేయంతో గతఐదేళ్లుగా ట్రస్ట్ కార్స్‌ను నిర్వహిస్తున్నామని నాచారంలోని ట్రస్ట్ కార్స్ యజమాని రోషన్ తెలిపారు. నాచారంలోని ట్రస్ట్ కార్స్ లో సెకండ్ హ్యాండ్ కార్ మేళా శనివారం, అది వారం నిర్వహింస్తున్నారు. ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ మీ ఫ్యామిలీతో బయటకి వెళ్లేందుకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన కార్ కావాలంటే వెంటనే నాచారంలోని ట్రస్ట్ కార్స్ ను సంప్రదించాలని సూచించారు. తక్కువ ధరలో సెకండ్ హ్యాండ్ కార్లను డైరెక్ట్ కస్టమర్ టూ కస్టమర్ డీల్ కుదుర్చుతున్నామని తెలిపారు. కేవలం 25 వేల రూపాయలు డౌన్ పేమెంట్ తోనే కార్ ను కస్టమర్ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంతోమంది కస్టమర్లు నేడు కార్ మేళాలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో కార్ ఉండాలి.ఇంటింటికి ట్రస్ట్ కార్ ఉండాలనే కాన్సెప్ట్ తో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు చలికాలంలో బైక్ ల మీద చిన్న పిల్లలను తీసుకెళ్లకుండా ట్రస్ట్ కార్స్ లో కార్ ని కొనుక్కొని సంతోషంగా వెళ్లాలని సూచించారు. దాదాపు 150 నుంచి 200 కార్ల వరకు కార్ మేళాలో పెట్టడం జరిగిందన్నారు.డిసెంబర్ డిసెంబర్ 31 వరకు ఆఫర్ మేళా నిర్వహిస్తున్నట్లు రోషన్ తెలిపారు.

### జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం
## నూతన పాలకవర్గం నియామకం...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



యువజన సంఘం జగద్గిరిగుట్ట నూతన అధ్యక్షులుగా బీసం సంపత్ సాగర్ ప్రదాన కార్యదర్శిగా కె పి కిషోర్ సాగర్ కోషాదికారిగా కె సుమన్ సాగర్ ఉపాధ్యక్షులు: చిలుకా చంద్రశేఖర్ సాగర్, అస్కాని శ్రీనివాస్ సాగర్, సంయుక్త కార్యదర్శులుగా ఎం రాజు సాగర్ సిహెచ్ సంజీవ్ సాగర్ వి కిషోర్ సాగర్ కె మల్లికార్జున్ సాగర్ ఉపకోషాధికారులుగా జి చంద్రశేఖర్ సాగర్ ఎ భరత్ సాగర్ జీ చిన్నసాగర్ బి సతీష్ సాగర్ క్రిడా మరియు ప్రచారకార్యదర్శులుగా జీ వినోద్ సాగర్ సిడి రమేష్ సాగర్ కార్య నిర్వాహణ కార్యదర్శులుగా ఎ హరికృష్ణ సాగర్ డి శివ సాగర్ జి భాను సాగర్ ఎస్ శివసాగర్, గౌరవ సలహాదారులు ఏ.శ్రీనివాస్ సాగర్ (రాచాల) కె శేఖర్ సాగర్ జి ప్రవీణ్ సాగర్ ఎం మురళీ సాగర్ కార్యవర్గ సభ్యులు: వై రాజు సాగర్ సి హెచ్ కళ్యాణ్ డి రమేష్ సాగర్ ఎం వినోద్ సాగర్ వి పూర్ణ చందర్ సాగర్ డి రవి సాగర్ తదితరులు నియమితులయ్యారు.

## వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్ సాగర్, కోశాధికారిగా ఇ. అరవింద్ నియమితులయ్యారు.గౌరవ సలహాదారులుగా సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్‌రావు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతి నిధి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసత్యనారాయణయాదవ్, సోములు,రామ్‌చందర్, సోమయ్య,రాజేందర్, రవిచందర్, మురళి, యాదగిరి, రమేష్ చారి, అశోక్, శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్ధులు, సాయిరాం, నర్సింహా, చంద్ర సాగర్, సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

### శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో
## శత రుద్రాభిషేకము, వాస్తు పూజ, వాస్తు హెూమాలు

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా రెండవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులచే మహాన్యాస పారాయణము, శ్రీ అయ్యప్ప స్వామివారికి శత రుద్రాభిషేకము, వాస్తు పూజ, వాస్తు హెూమాలు, వాస్తు బలి వంటి విశేష పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. అనంతరం ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తికి ఏనుగు అంబారిపై కూకట్‌పల్లి గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగింపు మహెూత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 31వ తేదీన జరగనున్న పడిపూజలో ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న అమ్మాజీతో పాటు
## సీనియర్ నాయకులు సళ్ల శ్రీనివాస్ యాదవ్

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్ నియోజకవర్గం దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి, బిఆర్ఎస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాగంటి సునీత గోపీనాథ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు అమ్మాజీ తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సళ్ల శ్రీనివాస్ యాదవ్. వారు తెచ్చిన ప్రత్యేక కేకును మాగంటి సునీత గోపీనాథ్ తో కట్ చేపించి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కె.నాగరాజు, నవీన్ పటేల్, మాదాస్ వేణుగోపాల్, పూడి రవి కళ్యాణ్ పాల్గొని మాగంటి సునీత గోపీనాథ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూసఫ్ గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ పాల్గొన్నారు.

### మాగంటి సునీత గోపీనాథ్‌కి పుట్టినరోజు
## శుభాకాంక్షలు తెలిపిన ఐ.శరత్, వారి టీం

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



గణపతి కాంప్లెక్స్(జూబ్లీహిల్స్ నియోజకవర్గం) సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యా లయంలో దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ పుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ పుట్టిన రోజు వేడుకల్లో యూసఫ్ గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐ. శరత్ వారి టీం తో పాల్గొని, ఆమెకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి వారు తెచ్చిన ప్రత్యేక కేకును మాగంటి సునీత గోపీనాథ్‌తో కట్ చేపించి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడ డివిజన్ కార్పొరేటర్ రాజకుమార్ పటేల్ పాల్గొన్నారు. వారితోపాటు నర్సింగ్ దాస్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పి. కోటేశ్వరరావు పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.